క్లుప్తంగా...

చిన్నారులకు టీకాలు



చిన్నారులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

ఫిలింనగర్: మిషన్ ఇంద్రధనుష్ 5.0 కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు టీకా కార్యక్రమాన్ని ఫిలింనగర్‌లోని జ్ఞానిజైల్‌సింగ్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఏటా ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో ఐదేళ్ల లోపు చిన్నారులకు టీకాలు వేస్తుంటారు. ఈ నెల 9 నుంచి 14 వరకు టీకాల కార్యక్రమం కొనసాగనుంది. పిల్లలకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని యూపీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది సూచించారు.

ఘనంగా అపోలో మెడికల్ కాలేజీ స్నాతకోత్సవం

బంజారాహిల్స్: అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ స్నాతకోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లోని అపోలో హాస్పిటల్స్‌లో జరిగిన ఈ వేడుకలో పోస్ట్ గ్రాడ్యుయేట్ బ్యాచ్–2020, అండర్ గ్రాడ్యుయేట్ బ్యాచ్–2017 విద్యార్థులకు పట్టాలు అందజేశారు. ముఖ్యఅతిథులుగా పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా (పీహెచ్ఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు, ప్రొఫెసర్ శ్రీనాథ్‌రెడ్డి, అపోలో హాస్పిటల్స్ గ్రూప్ వ్యవస్థాపకుడు, చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు డాక్టర్ బొబ్బా హర్షిత, ఐరీన్ అల్బీకి బంగారు పతకాలను ప్రదానం చేశారు.

ఓయూ లేడీస్ హాస్టల్ మెస్ మూసివేత



ఓయూలో రాస్తారోకో చేస్తున్న విద్యార్థినులు

ఉస్మానియా యూనివర్సిటీ: దసరా సెలవుల కారణంగా ఓయూ క్యాంపస్‌లోని పీహెచ్‌డీ లేడీస్ హాస్టల్స్ మెస్‌ను శుక్రవారం మూసివేశారు. ఇందుకు నిరసనగా విద్యార్థినులు హాస్టల్ ఎదుట రాస్తారోకో చేశారు. వారు మాట్లాడుతూ పీహెచ్‌డీ పరిశోధనలు, వి విధ పరీక్షలు ఉన్నందున మెస్‌లను కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థినుల ఆందోళన కారణంగా ట్రాఫిక్ జామ్ కావడంతో ఓయూ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

ఓయూ న్యాయకళాశాలలో ఘనంగా ట్రెడిషనల్ డే


ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ న్యాయకళాశాలలో ట్రెడిషనల్ డే ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో వివిధ కార్యక్రమాలు చేపట్టారు. అధ్యాపకులతో కలసి ఆటపాటలతో బతుకమ్మను నిర్వహించారు.

బ్రెస్ట్ కేన్సర్‌పై అవగాహన వాక్



అవగాహన ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ టి.కె.శ్రీదేవి తదితరులు

ఖైరతాబాద్: ఎంఎన్‌జె కేన్సర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం బ్రెస్ట్ కేన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. లుంబినీ పార్క్ నుంచి రవీంద్రభారతి వరకు కొనసాగిన ఈ ర్యాలీని ప్రభుత్వ ఆర్థికశాఖ కార్యదర్శి డాక్టర్ టీ.కే.శ్రీదేవి, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈఓ ఎస్.ఆర్.విశాలాక్షి, ఎంఎన్‌జె కేన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ జయలతతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జైళ్ల శాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ బంగారు అమరావతి, నిలోఫర్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, గైనకాలజిస్ట్ డాక్టర్ జయంతి, ఆర్ఎంఓ డాక్టర్ నిర్మలా సర్దార్, మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న యువతులు..

మరో చాన్స్

ఈ నెల 31 వరకు ఓటరు నమోదుకు మరో అవకాశం

- నవంబర్ 15న తుది జాబితా
- సద్వినియోగం చేసుకోవాలంటున్న అధికారులు

బంజారాహిల్స్: ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ముగిసింది. ఈ నెల 4న తుది ఓటరు జాబితాను జీహెచ్ఎంసీ అధికారులు వెల్లడించారు. ఖైరతాబాద్ నియోజక వర్గంలో 2,89,558, జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో 3,75,430 ఓటర్లు ఉన్నట్లు తేల్చారు. అయితే ఎన్నికల సంఘం తాజా ఉత్తర్వుల మేరకు ఈ నెల 31 వరకు కొత్తగా ఓటర్లుగా చేరేందుకు మరో అవకాశం కల్పించారు. తమ ఓటును బదిలీ చేసుకునేందుకు కూడా వెసులుబాటు కల్పించారు. కొత్తగా ఓటర్లు నమోదు చేసుకుంటే నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు అవకాశం దక్కనుంది. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకునేందుకు మరోసారి అవకాశం ఇచ్చిన నేపథ్యంలో జాబితాలో పేరులేని వారంతా ముందుకు రావాలని ఎన్నికల అధికారులు కోరుతున్నారు. ఇప్పటికే అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక సవరణ కార్యక్రమాలను బూత్ లెవల్ స్థాయిలో ఇంటింటికి తిరిగి పకడ్బందీగా చేపట్టడంతో ఈ ఫలితాలు వెలుగు చూశాయి. మొత్తం



జాబితాలో పేరు చూసుకుంటున్న ఓటరు

మీద అధికారులు క్షేత్ర స్థాయి సిబ్బంది ఇంటింటికి తిరిగి పురుషులు, మహిళలతో పాటు థర్డ్ జెండర్ ఓటర్ల నమోదుకు తీవ్రంగా కృషి చేశారు.



నమోదుకు ఫారం–6, బదిలీకి ఫారం–8

ముసాయిదా జాబితాతో పోలిస్తే తుది జాబితాలో ఓటర్లు పెరిగినా పోలింగ్ తేదీ నాటికి 18 ఏళ్లు దాటిన వారందరికీ మరో అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఇప్పటికే రిటర్నింగ్ అధికారులకు ఈ ప్రక్రియపై సూచనలు జారీ చేశారు. ఈ నెల 31 వరకు బీఎల్‌వోలు, సహాయ రిటర్నింగ్ అధికారుల ద్వారా ఫారం–6 పొంది కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించారు. ఓటరు జాబితాలో పేర్లు ఉండి ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన వారు తమ ఓటును ఆయా నియోజక వర్గాలకు బదిలీ చేసుకునేందుకు కూడా ఫారం–8లో అవకాశం కల్పించారు. ఈ నెలాఖరు వరకు ఎన్నికల అధికారుల వద్ద సంబంధిత సమాచారం, సదరు ఫారాలు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. వీటిని ఆన్‌లైన్‌లో సమర్పించి ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. ఫారాలను జీహెచ్ఎంసీ కార్యాలయాలు, బీఎల్‌వోల యాప్‌లో మీసేవా కేంద్రాల ద్వారా నమోదుకు అవకాశం ఉంది.

ఓటు తొలగిస్తే ఏం చేయాలి..?

30 ఏళ్ల వయసున్న వారు గతంలో ఏదైనా నియోజక వర్గంలో ఓటరుగా నమోదై ఉంటారు. ఇలాంటి వారిలో కొందరు ప్రస్తుతం మరో నియోజక వర్గంలో నివసిస్తుంటారు. వారు గతంలో ఓటు వేసిన నియోజక వర్గంలో ఓటు తొలగించి ఉంటే తమ ఓటరు గుర్తింపు కార్డు చూపించి ప్రస్తుతం నివాసం ఉంటున్న నియోజక వర్గంలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఇందుకు ఫారం–6లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

నవంబర్ 15న తుది జాబితా..

ఈ నెల 31 వరకు అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. నవంబర్ 10 వరకు కొత్తగా వచ్చిన దరఖాస్తులను బీఎల్‌వోలు ఇంటింటికి తిరిగి పరిశీలించి అర్హత ఉంటే జాబితాను పంపిస్తారు. నవంబర్ 15న ఓటరు తుది జాబితా వెలువడుతుంది. తుది జాబితాలో ఉండే ఓటర్లంతా నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఓటు వేసేందుకు అర్హులవుతారు. తాజాగా వచ్చిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవడమే కాకుండా సందేహాలు ఉంటే సమీపంలోని బీఎల్‌ఓలను సంప్రదించవచ్చు.

– ప్రశాంతి, ఏఈఆర్‌వో
ఖైరతాబాద్ నియోజకవర్గం

మాట మీద నిలబడతా..

జంగ్ తెలంగాణ 2023

బంజారాహిల్స్: తాను మాటిస్తే తప్పనని అందుకే ఆసిఫ్ నగర్‌లో మూడు సార్లు గెలిచానని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన అనంతరం మొట్టమొదటి కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం ఖైరతాబాద్ డివిజన్‌నుంచి ప్రారంభించారు. జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను మాట మీద నిలబడేవాడినన్నారు. అందుకే ఆసిఫ్‌నగర్‌లో మూడు సార్లు గెలిచానన్నారు. యోజక వర్గంలో 3600 మందికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చానన్నారు. ఇతర పార్టీల వారికి కూడా దళిత బంధు తదితర పథకాలను అందించానన్నారు. ఈ నెల 5న 1800 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వచ్చి ఉండేవని అంతలోనే ఎన్నికల కోడ్ వచ్చిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానన్నారు. ఖైరతాబాద్‌లో మళ్లీ గులాబీజెండా ఎగురడం ఖాయమన్నారు. సీఎం హ్యాట్రిక్ సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఓట్ల కోసం వస్తుంటాయని వీరేం చేశారని వారిని నిలదీయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఖైరతాబాద్ డివిజన్‌లో మెజార్టీ సాధించే దిశలో నేతలు, కార్యకర్తలు కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉన్న రాష్ట్రాల్లో ఆరు గ్యారెంటీలు ఇస్తున్నారో లేదో నిలదీయాలన్నారు. అరచేతిలో వైకుంఠం చూపించే కాంగ్రెస్‌ను నమ్మవద్దన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్నా, ఖైరతాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొయ్యాడ అరుణ్ కుమార్, మహేందర్ బాబు, మహేష్‌యాదవ్, ప్రవీణ్ కుమార్, కమ్మరి వినయ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దానం నాగేందర్

ఎన్నికల అధికారుల నియామకం

బంజారాహిల్స్: ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రతి నియోజక వర్గానికి ఒక ఎన్నికల అధికారిని నియమించింది. జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ దోత్రేను ఖైరతాబాద్ అసెంబ్లీ ఎన్నికల అధికారిగా, సికింద్రాబాద్ ఆర్డీవో రవిని జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలు పూర్తయి ఫలితాలు ప్రకటించే వరకు వీరు రిటర్నింగ్ అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తారు. వీరికి సహాయకులుగా ఖైరతాబాద్, షేక్‌పేట మండల తహసీల్దార్లు, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్లు, సహాయ రిటర్నింగ్ అధికారులుగా కొనసాగుతారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఏవైనా ఇబ్బందులు ఎదురైనా, అభ్యర్థులు డబ్బులు, బహుమతులు, ఇతర ప్రలోభాలకు గురి చేసినా వెంటనే నియోజక వర్గం రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసే అవకాశం కల్పించారు. వీరు విచారణ చేపట్టి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకుంటారు. ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో వెంకటేష్ దోత్రే, బంజారాహిల్స్‌లోని షేక్ పేట మండల కార్యాలయంలో రవి ఇక్కడ ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారు. నేరుగా అక్కడికి వెళ్ళి కూడా అక్రమాలపై ఫిర్యాదు చేయవచ్చు.



జూబ్లీహిల్స్ ఎన్నికల అధికారి రవి



ఖైరతాబాద్ ఎన్నికల అధికారి వెంకటేష్

సీ విజిల్‌తో అక్రమాలకు అడ్డుకట్ట

ఎన్నికల నేపథ్యంలో జరిగే అక్రమాలు, ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులు, బెదిరింపులు తదితర అంశాలపై ఫిర్యాదు చేసేందుకు సీ– విజిల్ యాప్‌ను కేంద్ర ఎన్నికల సంఘం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్‌ను ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు అనుసంధానం చేశారు. లౌడ్‌స్పీకర్లు ఏర్పాటు చేయడం ఇళ్ల వద్ద అనుమతులు లేకుండా బ్యానర్లు, పోస్టర్లు అంటించడం, డబ్బు పంచడం, వివిధ రకాల బహుమతులు అందించడం, మద్యం పంపిణీ, ఓటర్లను బెదిరించడం ఇలా ఏదైనా ఫిర్యాదులు ఉంటే వారికి సంబంధించిన ఫొటోలు కానీ, రికార్డులు కానీ, వీడియోలు, ఇతర ఆధారాలను సీ–విజిల్ యాప్‌లో నమోదు చేస్తే ఫ్లయింగ్ స్క్వాడ్‌కు ఫిర్యాదు చేసిన వంద నిమిషాల్లో అక్కడికి వచ్చి విచారణ చేపడతారు.

మధురలో శ్రీ కృష్ణ మందిరం నిర్మించాలి



మాట్లాడుతున్న మహేష్ యాదవ్

పంజగుట్ట: శ్రీ కృష్ణుని జన్మస్థలమైన మధురలో స్థల వివాదాన్ని వెంటనే పరిష్కరించి భవ్య శ్రీ కృష్ణ మందిరాన్ని నిర్మించాలని అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ అధ్యక్షులు మహేష్ యాదవ్ అన్నారు. మధుర దేవాలయ నిర్మాణంపై త్వరలోనే దేశవ్యాప్త ఉద్యమం చేపడతామన్నారు. దేశంలో 28 కోట్ల జనాభా ఉన్న యాదవులకు రాజస్థాన్ తరహాలో అన్ని రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో శ్రీకృష్ణ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ రామచంద్ర యాదవ్, వర్కింగ్ ప్రసిడెంట్ వెంగళరావు, జాతీయ సెక్రటరీ కరాటే కల్యాణి, జాతీయ ప్రధాన కార్యదర్శి కుమార్ చౌదరీ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి వెంకటేష్ యాదవ్‌లతో కలిసి మాట్లాడుతూ ..దేశంలో బీసీలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలు పరిష్కారం కావాలంటే జనగణనతో పాటు కుల గణన వెంటనే చేపట్టాలన్నారు. దేశంలో అత్యధిక జనాభా ఉన్న యాదవులు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయంగా వెనబాటుకు గురవుతున్నారన్నారు. యాదవులతో పాటు బీసీలను చైతన్యం చేసి రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాడతామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం 20 ఎమ్మెల్యే సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాగుల శ్రీనివాస్ యాదవ్, నరేందర్ యాదవ్, భాస్కర్ యాదవ్, శంకర్ యాదవ్, మల్లేష్, గంగాధర్, అరవింద్ పాల్గొన్నారు.

కోటి లింగాల తయారీ



ఖైరతాబాద్: కాశీ మహా క్షేత్రంలో జరిగే కోటి పార్థవ శివలింగాల తయారీ కార్యక్రమం శుక్రవారం ఖైరతాబాద్‌లోని బ్రైట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీహాల్‌లో నిర్వహించారు. విజయానందనాథ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి పార్థవ శివ లింగాల తయారీ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ విజయారెడ్డి పాల్గొని స్థానిక మహిళలతో కలిసి శివలింగాలను తయారు చేశారు.

గుడ్డులో పోషకాలు మెండు

పంజగుట్ట: పౌష్టికాహారంలో తల్లిపాల తర్వాత గుడ్డు మొదటిస్థానంలో ఉంటుందని నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ సలహాదారు డాక్టర్ కరణం బాలస్వామి అన్నారు. మానవ జీవితానికి కావల్సిన 45 ధాతువుల్లో 44 గుడ్డులో ఉన్నాయన్నారు. ప్రపంచ ఎగ్ డేను పురస్కరించుకుని శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్, పౌల్ట్రీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, జాతీయ గుడ్లు, కోడి మాంసం ప్రచార సంఘం, భారతీయ కోళ్ల పెంపక పత్రికా రచయితల సంఘం ఆధ్వర్యంలో గుడ్డుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బసవతారకం కేన్సర్ ఆసుపత్రి పేషెంట్లకు మూడు రోజులకు సరిపడా గుడ్లను అందజేశారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ .. ఆధునిక జీవన శైలిలో అన్ని వ్యాధులకు గుడ్డు పరిష్కారమన్నారు. చాలా మంది పచ్చసొనాను బూచిగా చూపుతున్నారని అయితే పచ్చసొనా ఆరోగ్యానికి ఎంతో మంచిదని అందులో 12 రకాల ఖనిజాలు, 8 రకాల లవణాలు ఉన్నాయని, మహిళలకు, గర్భిణులకు కావాల్సిన ఐరన్, ఫోలిక్ ఆమ్లాలు, బి 12 పచ్చసొనాలో అధికంగా ఉంటుందన్నారు. ఏడు నెలల శిశువు నుండి బతికినంత కాలం గుడ్డును ఏదో ఒక రూపంలో ప్రతి రోజు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఆయా సంఘాల ప్రతినిధులు ఏజిల్ కుమార్, ఉదయ్ సింగ్, సంజీవ రెడ్డి, సుధాకర్, డి.ఎస్.సుబ్రమణ్యం, జి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



బసవతారకం ఆసుపత్రి ప్రతినిధులకు గుడ్లు అందజేస్తున్న పౌల్ట్రీ సంఘాల ప్రతినిధులు

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోర్సులకు స్పెషల్ రీ అడ్మిషన్లు

బంజారాహిల్స్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పాత బ్యాచ్‌ల విద్యార్థులకు తమ కోర్సు పూర్తి చేసుకోవడానికి స్పెషల్ రీ అడ్మిషన్ కల్పిస్తున్నట్లు విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎల్వీకే రెడ్డి తెలిపారు. 1991–2011 డిగ్రీ బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులకు తమ యూనివర్సిటీలో అడ్మిషన్ పొందేందుకు మరో అవకాశం కల్పించామన్నారు. గతంలో యూనివర్సిటీలోని పలు కోర్సుల్లో చేరి సకాలంలో కోర్సు పూర్తి చేయలేకపోయిన వి ద్యార్థులకు వాటిని పూర్తి చేయడానికే ప్రత్యేక అవకాశం కల్పిస్తున్నామన్నారు. రీ అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థులు జూబ్లీహిల్స్‌లోని యూనివర్సిటీ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ విద్యార్థి సేవల వి భాగాన్ని సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 7382929570 నెంబర్‌లో సంప్రదించవచ్చునన్నారు.

బైక్ దొంగ అరెస్ట్

రసూల్‌పురా: ద్విచక్ర వాహన దొంగను సీసీఎస్, ప్రత్యేక జోనల్ క్రైమ్ టీమ్ అదుపులోకి తీసుకుని బొల్లారం పోలీసులకు అప్పగించారు. సీఐ శ్రీనివాస్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కొకూర్‌కు చెందిన ఎస్‌కే. జహంగీర్ ఓ బైక్‌ను దొంగిలించి రాంకోఠిలో విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని జహంగీర్‌ను అదుపులోకి తీసుకున్నారు. బైక్ స్వాధీనం చేసుకుని బొల్లారం పోలీసులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆరు గ్యారంటీ పథకాలకు అనూహ్య స్పందన



శ్రీరాంనగర్‌లో పర్యటిస్తున్న అజహరుద్దీన్

రహమత్‌నగర్: కాంగ్రెస్ మెనిఫెస్టోలో పొందుపర్చిన ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అజాహరుద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయన రహమత్‌నగర్ డివిజన్ శ్రీరాంనగర్‌లో పాదయాత్ర నిర్వహించి ఆరు గ్యారంటీ పథకాలపై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిపించుకోవాలన్నారు. నాయకులు భవానీ శంకర్, సుల్తాన్, ఇబ్రహీం, గ్యారనాగరాజు, సుందర్,మాలకీ, కేశవులు, అరుణ్‌గౌడ్, మోసీస్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆయన శ్రీరాంనగర్ మసీదులో శుక్రవారం ప్రార్థనలు చేశారు.

రంగంలోకి దిగిన వీడియో సర్వైలెన్స్ బృందాలు

బంజారాహిల్స్: ఎన్నికల ప్రక్రియలో ప్రతి అంశాన్ని రికార్డు చేసేందుకు ఏర్పాటు చేసిన వీడియో సర్వైలెన్స్ బృందాలు ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజక వర్గాల ఎన్నికల కార్యాలయాలకు చేరాయి. ఆయా బృందాల్లోని సిబ్బంది ఎంపిక చేసిన చోట రాజకీయ పార్టీల సమావేశాలతో పాటు అధికారుల సమావేశాలు, వా హన చెకింగ్‌లను రికార్డు చేస్తారు. ఒక్కో నియోజక వర్గానికి ఆరు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఉంటాయని ఒక్కో టీమ్‌లో ఒక్కో కెమెరామెన్ ఉంటారని తెలిపారు.



జూబ్లీహిల్స్ నియోజక వర్గం ఎన్నికల కార్యాలయంలో వీడియో సర్వైలెన్స్ టీమ్‌లు

కేసీఆర్‌పై అభిమానంతో..

పంజగుట్ట: ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అభిమానాన్ని ఓ వ్యక్తి వెరైటీగా చాటుకున్నాడు. చిన్నపిల్లలు తొక్కే ట్రై సైకిల్‌పై కేసీఆర్ చిత్రపటాన్ని ఉంచి ప్రచారం చేస్తున్నాడు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సైకిల్‌ను తొక్కి చూపించారు. బాలానగర్‌కు చెందిన జి.అశోక్ ఆటోమొబైల్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. కేసీఆర్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకునేందుకు ఫ్రంట్ వీల్ 7 ఎంఎం, బ్యాక్ వీల్ 8 ఎమ్ఎమ్, వెడల్పు 12 సెంటీమీటర్లు, పొడవు 50 సెంటీ మీటర్లతో రెండు వైపులా హంస రెక్కలు వెల్డింగ్ చేసి, రెక్కలపై టీఆర్ఎస్ పథకాలు, ముందు భాగంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నాడు. మరోమారు కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని అందుకు శక్తివంచనలేకుండా కృషి చేస్తానని తెలిపాడు.



హంసరథం తొక్కుతున్న అశోక్

సైబర్ భద్రతపై ప్రచారం

వెంగళరావునగర్: నగరంలో నివసించే ప్రతి విద్యార్థిని సైబర్ భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని రూం టు రీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ సరిత అన్నారు. వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్‌లో శుక్రవారం రూం టు రీడ్ సంస్థ ఆధ్వర్యంలో సైబర్ భద్రత – నేను నా డిజిటల్ ప్రపంచం అంశంపై ఆటో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు ఇంటర్‌నెట్ అనేది బహుళ ప్రయోజనంతో పాటు అదేరీతిలో ప్రమాదకరంగా మారిందన్నారు. ప్రతి అంశం ఇంటర్‌నెట్ పొందు పరిచి ఉందని, ముఖ్యంగా విద్యార్థినులు ఇంటర్‌నెట్ ఉపయోగించే సమయంలో తమకు కావాల్సిన మేర మాత్రమే వాడుకుని అనంతరం దాని నుంచి వైదొలగాలన్నారు. నెట్‌లో అనవసరమైన లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని, తమ ఫోటోలు, సమాచారాన్ని పొందు పరచవద్దని సూచించారు. పొరబాటున మన సమాచారం ఇస్తే వారికి తెలియకుండానే సైబర్ ప్రమాదంలో పడిపోతారన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో రూం టు రీడ్ సంస్థ సీనియర్ సోషల్ మొబలైజర్ రాధిక, సోషల్ మొబిలైజర్ మమతారెడ్డి, స్వప్న మంజరి తదితరులు పాల్గొన్నారు.



ఆటోలో ప్రచారం చేస్తున్న రూం టు రీడ్ సంస్థ నిర్వాహకులు

కంటి చూపుపై శ్రద్ధ వహించాలి

బంజారాహిల్స్: ప్రపంచ కంటి చూపు దినోత్సవం సందర్భంగా శుక్రవారం బంజారాహిల్స్‌లోని విరించి ఆస్పత్రిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉచిత వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. త్రిపుర రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ కళ్యాణి రాయ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ కంటి చూపు విషయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మధుమేహం లాంటి వ్యాధులబారిన పడకుండా వైద్య సలహాలు పాటిస్తూ కంటిచూపును కాపాడుకోవాలన్నారు. ఈ ఏడాది ప్రపంచ కంటి చూపు దినోత్సవం థీమ్‌ను పని ప్రదేశంలో కంటిని ప్రేమించండి అనే కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిర్లక్ష్యం చేస్తే కంటి చూపు దెబ్బతినే ప్రమాదం ఏర్ప డుతుందన్నారు. ఆస్పత్రి వైస్ చైర్మన్ వేదుల సత్యనారాయణ, కంటి వైద్యుడు ఆసద్ సబేరి, డాక్టర్ నాజియా కౌసర్, డాక్టర్ అనామికా జోషి పాల్గొన్నా రు. ప్రతి 20 నిమిషాలకు 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును కనీసం 20 సెకండ్ల పాటు చూడటం తప్పనిసరిగా పాటించాలని కంటి వైద్యనిపుణులు సూచించారు.



కంటిచూపు దినోత్సవంలో పాల్గొన్న త్రిపుర ప్రభుత్వ చీఫ్ విప్ కళ్యాణి రాయ్

వాడ వాడలా ఘనంగా బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న శ్రీనిధి స్కూల్ చిన్నారులు



వివేకానంద గ్రామర్‌స్కూల్‌లో ..



సైఫాబాద్ సైన్స్ కాలేజీలో..

వెంగళరావునగర్: మధురానగర్‌కాలనీలోని శ్రీనిధి స్వీట్ ఏంజిల్స్ స్కూల్‌లో శుక్రవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లోని శ్రీనిధి బ్రాంచ్‌లకు చెందిన చిన్నారులు వేడుకలు నిర్వహించారు. తాము తీసుకువచ్చిన బతుకమ్మలను అందంగా పేర్చి దాని చుట్టూ ఆటలాడుతూ పాటలు పాడుతూ సందడి చేశారు. స్వీట్ ఏంజిల్స్ స్కూల్ డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ ప్రతి పర్వదినాన్ని తమ పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వివిధ బ్రాంచ్‌లకు చెందిన డైరెక్టర్లు సుకుమార్, కృష్ణవేణి, మంగళారపు లక్ష్మణ్, ప్రిన్సిపాల్ కె.గీత, వైస్ ప్రిన్సిపాల్స్ విమల, రాజేశ్వరి, అన్ని స్కూల్స్ టీచర్లు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.



న్యూటన్ స్కూల్‌లో ..

వేడుకగా బతుకమ్మ పండుగ

ఫిలింనగర్: సైఫాబాద్ సైన్స్ కాలేజీలో బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థులు శుక్రవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో అధ్యాపకులు, విద్యార్థులు బతుకమ్మ ఆడి సందడి చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె. లక్ష్మణ్ నాయక్, వైస్ ప్రిన్సిపాల్ నవనీత, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం. బాల కృష్ణ వేడుకలను ప్రారంభించారు.

ఫిలింనగర్‌లో..

ఫిలింనగర్‌లోని వివేకానంద గ్రామర్ స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ ఆడారు. పాఠశాల కరస్పాండెంట్ రామచంద్రయ్య, ప్రిన్సిపాల్ అనంతరాములు పాల్గొన్నారు.

రహమత్‌నగర్: రహమత్‌నగర్ న్యూటన్ హైస్కూల్, ఎస్పీఆర్‌హిల్స్ రెడ్ రోజ్ హైస్కూళ్లలో విద్యార్థులు బతుకమ్మ ఆటలతో సందడి చేశారు. వేడుకల్లో చైర్మన్ పీజేరెడ్డి, డైరెక్టర్లు రాజేష్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పద్మజ, శ్రీధర్, అమనగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

చిన్నారులకు టీకాలు



చిన్నారులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

ఫిలింనగర్: మిషన్ ఇంద్రధనుష్ 5.0 కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు టీకా కార్యక్రమాన్ని ఫిలింనగర్‌లోని జ్ఞానిజైల్‌సింగ్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఏటా ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో ఐదేళ్ల లోపు చిన్నారులకు టీకాలు వేస్తుంటారు. ఈ నెల 9 నుంచి 14 వరకు టీకాల కార్యక్రమం కొనసాగనుంది. పిల్లలకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని యూపీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది సూచించారు.

ఘనంగా అపోలో మెడికల్ కాలేజీ స్నాతకోత్సవం

బంజారాహిల్స్: అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ స్నాతకోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లోని అపోలో హాస్పిటల్స్‌లో జరిగిన ఈ వేడుకలో పోస్ట్ గ్రాడ్యుయేట్ బ్యాచ్–2020, అండర్ గ్రాడ్యుయేట్ బ్యాచ్–2017 విద్యార్థులకు పట్టాలు అందజేశారు. ముఖ్యఅతిథులుగా పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా (పీహెచ్‌ఎఫ్‌ఐ) మాజీ అధ్యక్షుడు, ప్రొఫెసర్ శ్రీనాథ్‌రెడ్డి, అపోలో హాస్పిటల్స్ గ్రూప్ వ్యవస్థాపకుడు, చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు డాక్టర్ బొబ్బా హర్షిత, ఐరీన్ అల్బీకి బంగారు పతకాలను ప్రదానం చేశారు.

ఓయూ లేడీస్ హాస్టల్ మెస్ మూసివేత



ఓయూలో రాస్తారోకో చేస్తున్న విద్యార్థినులు

ఉస్మానియా యూనివర్సిటీ: దసరా సెలవుల కారణంగా ఓయూ క్యాంపస్‌లోని పీహెచ్‌డీ లేడీస్ హాస్టల్స్ మెస్‌ను శుక్రవారం మూసివేశారు. ఇందుకు నిరసనగా విద్యార్థినులు హాస్టల్ ఎదుట రాస్తారోకో చేశారు. వారు మాట్లాడుతూ పీహెచ్‌డీ పరిశోధనలు, వి విధ పరీక్షలు ఉన్నందున మెస్‌లను కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థినుల ఆందోళన కారణంగా ట్రాఫిక్ జామ్ కావడంతో ఓయూ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

ఓయూ న్యాయకళాశాలలో ఘనంగా ట్రెడిషనల్ డే

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ న్యాయకళాశాలలో ట్రెడిషనల్ డే ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో వివిధ కార్యక్రమాలు చేపట్టారు. అధ్యాపకులతో కలసి ఆటపాటలతో బతుకమ్మను నిర్వహించారు.

బ్రెస్ట్ కేన్సర్‌పై అవగాహన వాక్



అవగాహన ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ టి.కె.శ్రీదేవి తదితరులు

ఖైరతాబాద్: ఎంఎన్‌జె కేన్సర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం బ్రెస్ట్ కేన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. లుంబినీ పార్క్ నుంచి రవీంద్రభారతి వరకు కొనసాగిన ఈ ర్యాలీని ప్రభుత్వ ఆర్థికశాఖ కార్యదర్శి డాక్టర్ టీ.కే.శ్రీదేవి, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈఓ ఎస్.ఆర్.విశాలాక్షి, ఎంఎన్‌జె కేన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ జయలతతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జైళ్ల శాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ బంగారు అమరావతి, నిలోఫర్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, గైనకాలజిస్ట్ డాక్టర్ జయంతి, ఆర్ఎంఓ డాక్టర్ నిర్మలా సర్దార్, మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.




ర్యాలీలో పాల్గొన్న యువతులు..

మరో చాన్స్

ఈ నెల 31 వరకు ఓటరు నమోదుకు మరో అవకాశం

- నవంబర్ 15న తుది జాబితా
- సద్వినియోగం చేసుకోవాలంటున్న అధికారులు



జాబితాలో పేరు చూసుకుంటున్న ఓటరు

బంజారాహిల్స్: ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ముగిసింది. ఈ నెల 4న తుది ఓటరు జాబితాను జీహెచ్ఎంసీ అధికారులు వెల్లడించారు. ఖైరతాబాద్ నియోజక వర్గంలో 2,89,558, జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో 3,75,430 ఓటర్లు ఉన్నట్లు తేల్చారు. అయితే ఎన్నికల సంఘం తాజా ఉత్తర్వుల మేరకు ఈ నెల 31 వరకు కొత్తగా ఓటర్లుగా చేరేందుకు మరో అవకాశం కల్పించారు. తమ ఓటును బదిలీ చేసుకునేందుకు కూడా వెసులుబాటు కల్పించారు. కొత్తగా ఓటర్లు నమోదు చేసుకుంటే నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు అవకాశం దక్కనుంది. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకునేందుకు మరోసారి అవకాశం ఇచ్చిన నేపథ్యంలో జాబితాలో పేరులేని వారంతా ముందుకు రావాలని ఎన్నికల అధికారులు కోరుతున్నారు. ఇప్పటికే అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక సవరణ కార్యక్రమాలను బూత్ లెవల్ స్థాయిలో ఇంటింటికి తిరిగి పకడ్బందీగా చేపట్టడంతో ఈ ఫలితాలు వెలుగు చూశాయి. మొత్తం మీద అధికారులు క్షేత్ర స్థాయి సిబ్బంది ఇంటింటికి తిరిగి పురుషులు, మహిళలతో పాటు థర్డ్ జెండర్ ఓటర్ల నమోదుకు తీవ్రంగా కృషి చేశారు.



నమోదుకు ఫారం–6, బదిలీకి ఫారం–8

ముసాయిదా జాబితాతో పోలిస్తే తుది జాబితాలో ఓటర్లు పెరిగినా పోలింగ్ తేదీ నాటికి 18 ఏళ్లు దాటిన వారందరికీ మరో అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఇప్పటికే రిటర్నింగ్ అధికారులకు ఈ ప్రక్రియపై సూచనలు జారీ చేశారు. ఈ నెల 31 వరకు బీఎల్‌వోలు, సహాయ రిటర్నింగ్ అధికారుల ద్వారా ఫారం–6 పొంది కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించారు. ఓటరు జాబితాలో పేర్లు ఉండి ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన వారు తమ ఓటును ఆయా నియోజక వర్గాలకు బదిలీ చేసుకునేందుకు కూడా ఫారం–8లో అవకాశం కల్పించారు. ఈ నెలాఖరు వరకు ఎన్నికల అధికారుల వద్ద సంబంధిత సమాచారం, సదరు ఫారాలు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. వీటిని ఆన్‌లైన్‌లో సమర్పించి ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. ఫారాలను జీహెచ్ఎంసీ కార్యాలయాలు, బీఎల్‌వోల యాప్‌లో మీసేవా కేంద్రాల ద్వారా నమోదుకు అవకాశం ఉంది.

ఓటు తొలగిస్తే ఏం చేయాలి..?

30 ఏళ్ల వయసున్న వారు గతంలో ఏదైనా నియోజక వర్గంలో ఓటరుగా నమోదై ఉంటారు. ఇలాంటి వారిలో కొందరు ప్రస్తుతం మరో నియోజక వర్గంలో నివసిస్తుంటారు. వారు గతంలో ఓటు వేసిన నియోజక వర్గంలో ఓటు తొలగించి ఉంటే తమ ఓటరు గుర్తింపు కార్డు చూపించి ప్రస్తుతం నివాసం ఉంటున్న నియోజక వర్గంలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఇందుకు ఫారం–6లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.



నవంబర్ 15న తుది జాబితా..

ఈ నెల 31 వరకు అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. నవంబర్ 10 వరకు కొత్తగా వచ్చిన దరఖాస్తులను బీఎల్‌వోలు ఇంటింటికి తిరిగి పరిశీలించి అర్హత ఉంటే జాబితాను పంపిస్తారు. నవంబర్ 15న ఓటరు తుది జాబితా వెలువడుతుంది. తుది జాబితాలో ఉండే ఓటర్లంతా నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఓటు వేసేందుకు అర్హులవుతారు. తాజాగా వచ్చిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవడమే కాకుండా సందేహాలు ఉంటే సమీపంలోని బీఎల్‌ఓలను సంప్రదించవచ్చు.

– ప్రశాంతి, ఏఈఆర్‌వో
ఖైరతాబాద్ నియోజకవర్గం

మాట మీద నిలబడతా..



సమావేశంలో మాట్లాడుతున్న దానం నాగేందర్

బంజారాహిల్స్: తాను మాటిస్తే తప్పనని అందుకే ఆసిఫ్ నగర్‌లో మూడు సార్లు గెలిచానని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన అనంతరం మొట్టమొదటి కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం ఖైరతాబాద్ డివిజన్‌నుంచి ప్రారంభించారు. జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను మాట మీద నిలబడేవాడినన్నారు. అందుకే ఆసిఫ్‌నగర్‌లో మూడు సార్లు గెలిచానన్నారు. యోజక వర్గంలో 3600 మందికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చానన్నారు. ఇతర పార్టీల వారికి కూడా దళిత బంధు తదితర పథకాలను అందించానన్నారు. ఈ నెల 5న 1800 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వచ్చి ఉండేవని అంతలోనే ఎన్నికల కోడ్ వచ్చిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానన్నారు. ఖైరతాబాద్‌లో మళ్లీ గులాబీజెండా ఎగురడం ఖాయమన్నారు. సీఎం హ్యాట్రిక్ సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఓట్ల కోసం వస్తుంటాయని వీరేం చేశారని వారిని నిలదీయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఖైరతాబాద్ డివిజన్‌లో మెజార్టీ సాధించే దిశలో నేతలు, కార్యకర్తలు కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉన్న రాష్ట్రాల్లో ఆరు గ్యారెంటీలు ఇస్తున్నారో లేదో నిలదీయాలన్నారు. అరచేతిలో వైకుంఠం చూపించే కాంగ్రెస్‌ను నమ్మవద్దన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్నా, ఖైరతాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొయ్యాడ అరుణ్ కుమార్, మహేందర్ బాబు, మహేష్‌యాదవ్, ప్రవీణ్ కుమార్, కమ్మరి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అధికారుల నియామకం



జూబ్లీహిల్స్ ఎన్నికల అధికారి రవి



ఖైరతాబాద్ ఎన్నికల అధికారి వెంకటేష్

బంజారాహిల్స్: ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రతి నియోజక వర్గానికి ఒక ఎన్నికల అధికారిని నియమించింది. జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ దోత్రేను ఖైరతాబాద్ అసెంబ్లీ ఎన్నికల అధికారిగా, సికింద్రాబాద్ ఆర్డీవో రవిని జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలు పూర్తయి ఫలితాలు ప్రకటించే వరకు వీరు రిటర్నింగ్ అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తారు. వీరికి సహాయకులుగా ఖైరతాబాద్, షేక్‌పేట మండల తహసీల్దార్లు, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్లు, సహాయ రిటర్నింగ్ అధికారులుగా కొనసాగుతారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఏవైనా ఇబ్బందులు ఎదురైనా, అభ్యర్థులు డబ్బులు, బహుమతులు, ఇతర ప్రలోభాలకు గురి చేసినా వెంటనే నియోజక వర్గం రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసే అవకాశం కల్పించారు. వీరు విచారణ చేపట్టి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకుంటారు. ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో వెంకటేష్ దోత్రే, బంజారాహిల్స్‌లోని షేక్ పేట మండల కార్యాలయంలో రవి ఇక్కడ ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారు. నేరుగా అక్కడికి వెళ్లి కూడా అక్రమాలపై ఫిర్యాదు చేయవచ్చు.

సీ విజిల్‌తో అక్రమాలకు అడ్డుకట్ట

ఎన్నికల నేపథ్యంలో జరిగే అక్రమాలు, ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులు, బెదిరింపులు తదితర అంశాలపై ఫిర్యాదు చేసేందుకు సీ– విజిల్ యాప్‌ను కేంద్ర ఎన్నికల సంఘం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్‌ను ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు అనుసంధానం చేశారు. లౌడ్‌స్పీకర్లు ఏర్పాటు చేయడం ఇళ్ల వద్ద అనుమతులు లేకుండా బ్యానర్లు, పోస్టర్లు అంటించడం, డబ్బు పంచడం, వివిధ రకాల బహుమతులు అందించడం, మద్యం పంపిణీ, ఓటర్లను బెదిరించడం ఇలా ఏదైనా ఫిర్యాదులు ఉంటే వారికి సంబంధించిన ఫొటోలు కానీ, రికార్డులు కానీ, వీడియోలు, ఇతర ఆధారాలను సీ–విజిల్ యాప్‌లో నమోదు చేస్తే ఫ్లయింగ్ స్క్వాడ్‌కు ఫిర్యాదు చేసిన వంద నిమిషాల్లో అక్కడికి వచ్చి విచారణ చేపడతారు.

మధురలో శ్రీ కృష్ణ మందిరం నిర్మించాలి



మాట్లాడుతున్న మహేష్ యాదవ్

పంజగుట్ట: శ్రీ కృష్ణుని జన్మస్థలమైన మధురలో స్థల వివాదాన్ని వెంటనే పరిష్కరించి భవ్య శ్రీ కృష్ణ మందిరాన్ని నిర్మించాలని అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ అధ్యక్షులు మహేష్ యాదవ్ అన్నారు. మధుర దేవాలయ నిర్మాణంపై త్వరలోనే దేశవ్యాప్త ఉద్యమం చేపడతామన్నారు. దేశంలో 28 కోట్ల జనాభా ఉన్న యాదవులకు రాజస్థాన్ తరహాలో అన్ని రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో శ్రీకృష్ణ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ రామచంద్ర యాదవ్, వర్కింగ్ ప్రసిడెంట్ వెంగళరావు, జాతీయ సెక్రటరీ కరాటే కల్యాణి, జాతీయ ప్రధాన కార్యదర్శి కుమార్ చౌదరీ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి వెంకటేష్ యాదవ్‌లతో కలిసి మాట్లాడుతూ ..దేశంలో బీసీలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలు పరిష్కారం కావాలంటే జనగణనతో పాటు కుల గణన వెంటనే చేపట్టాలన్నారు. దేశంలో అత్యధిక జనాభా ఉన్న యాదవులు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయంగా వెనబాటుకు గురవుతున్నారన్నారు. యాదవులతో పాటు బీసీలను చైతన్యం చేసి రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాడతామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం 20 ఎమ్మెల్యే సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాగుల శ్రీనివాస్ యాదవ్, నరేందర్ యాదవ్, భాస్కర్ యాదవ్, శంకర్ యాదవ్, మల్లేష్, గంగాధర్, అరవింద్ పాల్గొన్నారు.

కోటి లింగాల తయారీ



ఖైరతాబాద్: కాశీ మహా క్షేత్రంలో జరిగే కోటి పార్థివ శివలింగాల తయారీ కార్యక్రమం శుక్రవారం ఖైరతాబాద్‌లోని బ్రైట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీహాల్‌లో నిర్వహించారు. విజయానందనాథ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి పార్థివ శివలింగాల తయారీ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ విజయారెడ్డి పాల్గొని స్థానిక మహిళలతో కలిసి శివలింగాలను తయారు చేశారు.

ఆరు గ్యారంటీ పథకాలకు అనూహ్య స్పందన



శ్రీరాంనగర్‌లో పర్యటిస్తున్న అజహరుద్దీన్

రహమత్‌నగర్: కాంగ్రెస్ మెనిఫెస్టోలో పొందుపర్చిన ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన అభిస్తుందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అజాహరుద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయన రహమత్‌నగర్ డివిజన్ శ్రీరాంనగర్‌లో పాదయాత్ర నిర్వహించి ఆరు గ్యారంటీ పథకాలపై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిపించుకోవాలన్నారు. నాయకులు భవానీ శంకర్, సుల్తాన్, ఇబ్రహీం, గ్యారనాగరాజు, సుందర్,మాలకీ, కేశవులు, అరుణ్‌గౌడ్, మోసీన్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆయన శ్రీరాంనగర్ మసీదులో శుక్రవారం ప్రార్థనలు చేశారు.

అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోర్సులకు స్పెషల్ రీ అడ్మిషన్లు

బంజారాహిల్స్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ పాత బ్యాచ్‌ల విద్యార్థులకు తమ కోర్సు పూర్తి చేసుకోవడానికి స్పెషల్ రీ అడ్మిషన్ కల్పిస్తున్నట్లు విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎల్వీకే రెడ్డి తెలిపారు. 1991–2011 డిగ్రీ బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులకు తమ యూనివర్సిటీలో అడ్మిషన్ పొందేందుకు మరో అవకాశం కల్పించామన్నారు. గతంలో యూనివర్సిటీలోని పలు కోర్సుల్లో చేరి సకాలంలో కోర్సు పూర్తి చేయలేకపోయిన వి ద్యార్థులకు వాటిని పూర్తి చేయడానికే ప్రత్యేక అవకాశం కల్పిస్తున్నామన్నారు. రీ అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థులు జూబ్లీహిల్స్‌లోని యూనివర్సిటీ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ విద్యార్థి సేవల వి భాగాన్ని సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 7382929570 నెంబర్‌లో సంప్రదించవచ్చునన్నారు.

రంగంలోకి దిగిన వీడియో సర్వైలెన్స్ బృందాలు



జూబ్లీహిల్స్ నియోజక వర్గం ఎన్నికల కార్యాలయంలో వీడియో సర్వైలెన్స్ టీమ్‌లు

బంజారాహిల్స్: ఎన్నికల ప్రక్రియలో ప్రతి అంశాన్ని రికార్డు చేసేందుకు ఏర్పాటు చేసిన వీడియో సర్వైలెన్స్ బృందాలు ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజక వర్గాల ఎన్నికల కార్యాలయాలకు చేరాయి. ఆయా బృందాల్లోని సిబ్బంది ఎంపిక చేసిన చోట రాజకీయ పార్టీల సమావేశాలతో పాటు అధికారుల సమావేశాలు, వా హన చెకింగ్‌లను రికార్డు చేస్తారు. ఒక్కో నియోజక వర్గానికి ఆరు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఉంటాయని ఒక్కో టీమ్‌లో ఒక్కో కెమెరామెన్ ఉంటారని తెలిపారు.

గుడ్డులో పోషకాలు మెండు



బసవతారకం ఆసుపత్రి ప్రతినిధులకు గుడ్లు అందజేస్తున్న పౌల్ట్రీ సంఘాల ప్రతినిధులు

పంజగుట్ట: పౌష్టికాహారంలో తల్లిపాల తర్వాత గుడ్డు మొదటిస్థానంలో ఉంటుందని నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ సలహాదారు డాక్టర్ కరణం బాలస్వామి అన్నారు. మానవ జీవితానికి కావల్సిన 45 ధాతువుల్లో 44 గుడ్డులో ఉన్నాయన్నారు. ప్రపంచ ఎగ్ డేను పురస్కరించుకుని శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్, పౌల్ట్రీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, జాతీయ గుడ్లు, కోడి మాంసం ప్రచార సంఘం, భారతీయ కోళ్ల పెంపక పత్రికా రచయితల సంఘం ఆధ్వర్యంలో గుడ్డుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బసవతారకం కేన్సర్ ఆసుపత్రి పేషెంట్లకు మూడు రోజులకు సరిపడా గుడ్లను అందజేశారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ .. ఆధునిక జీవన శైలిలో అన్ని వ్యాధులకు గుడ్డు పరిష్కారమన్నారు. చాలా మంది పచ్చసొనను బూచిగా చూపుతున్నారని అయితే పచ్చసొనా ఆరోగ్యానికి ఎంతో మంచిదని అందులో 12 రకాల ఖనిజాలు, 8 రకాల లవణాలు ఉన్నాయని, మహిళలకు, గర్భిణులకు కావాల్సిన ఐరన్, ఫోలిక్ ఆమ్లాలు, బి 12 పచ్చసొనాలో అధికంగా ఉంటుందన్నారు. ఏడు నెలల శిశువు నుండి బతికినంత కాలం గుడ్డును ఏదో ఒక రూపంలో ప్రతి రోజు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఆయా సంఘాల ప్రతినిధులు ఏజిల్ కుమార్, ఉదయ్ సింగ్, సంజీవ రెడ్డి, సుధాకర్, డి.ఎస్.సుబ్రమణ్యం, జి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ దొంగ అరెస్ట్

రసూల్‌పురా: ద్విచక్ర వాహన దొంగను సీసీఎస్, ప్రత్యేక జోనల్ క్రైమ్ టీమ్ అదుపులోకి తీసుకుని బొల్లారం పోలీసులకు అప్పగించారు. సీఐ శ్రీనివాస్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కొకూర్‌కు చెందిన ఎస్‌కే. జహంగీర్ ఓ బైక్‌ను దొంగిలించి రాంకోఠిలో విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని జహంగీర్‌ను అదుపులోకి తీసుకున్నారు. బైక్ స్వాధీనం చేసుకుని బొల్లారం పోలీసులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కేసీఆర్‌పై అభిమానంతో..



హంసరథం తొక్కుతున్న అశోక్

పంజగుట్ట: ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అభిమానాన్ని ఓ వ్యక్తి వెరైటీగా చాటుకున్నాడు. చిన్నపిల్లలు తొక్కే ట్రై సైకిల్‌పై కేసీఆర్ చిత్రపటాన్ని ఉంచి ప్రచారం చేస్తున్నాడు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సైకిల్‌ను తొక్కి చూపించారు. బాలానగర్‌కు చెందిన జి.అశోక్ ఆటోమొబైల్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. కేసీఆర్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకునేందుకు ఫ్రంట్ వీల్ 7 ఎంఎం, బ్యాక్ వీల్ 8 ఎమ్ఎమ్, వెడల్పు 12 సెంటీమీటర్లు, పొడవు 50 సెంటీ మీటర్లతో రెండు వైపులా హంస రెక్కలు వెల్డింగ్ చేసి, రెక్కలపై టీఆర్ఎస్ పథకాలు, ముందు భాగంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నాడు. మరోమారు కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని అందుకు శక్తివంచనలేకుండా కృషి చేస్తానని తెలిపాడు.


సైబర్ భద్రతపై ప్రచారం



ఆటోలో ప్రచారం చేస్తున్న రూం టు రీడ్ సంస్థ నిర్వాహకులు

వెంగళరావునగర్: నగరంలో నివసించే ప్రతి విద్యార్థిని సైబర్ భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని రూం టు రీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ సరిత అన్నారు. వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్‌లో శుక్రవారం రూం టు రీడ్ సంస్థ ఆధ్వర్యంలో సైబర్ భద్రత – నేను నా డిజిటల్ ప్రపంచం అంశంపై ఆటో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు ఇంటర్‌నెట్ అనేది బహుళ ప్రయోజనంతో పాటు అదేరీతిలో ప్రమాదకరంగా మారిందన్నారు. ప్రతి అంశం ఇంటర్‌నెట్ పొందు పరిచి ఉందని, ముఖ్యంగా విద్యార్థినులు ఇంటర్‌నెట్ ఉపయోగించే సమయంలో తమకు కావాల్సిన మేర మాత్రమే వాడుకుని అనంతరం దాని నుంచి వైదొలగాలన్నారు. నెట్‌లో అనవసరమైన లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని, తమ ఫోటోలు, సమాచారాన్ని పొందు పరచవద్దని సూచించారు. పొరబాటున మన సమాచారం ఇస్తే వారికి తెలియకుండానే సైబర్ ప్రమాదంలో పడిపోతారన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో రూం టు రీడ్ సంస్థ సీనియర్ సోషల్ మొబలైజర్ రాధిక, సోషల్ మొబిలైజర్ మమతారెడ్డి, స్వప్న మంజరి తదితరులు పాల్గొన్నారు.

కంటి చూపుపై శ్రద్ధ వహించాలి



కంటిచూపు దినోత్సవంలో పాల్గొన్న త్రిపుర ప్రభుత్వ చీఫ్ విప్ కళ్యాణి రాయ్

బంజారాహిల్స్: ప్రపంచ కంటి చూపు దినోత్సవం సందర్భంగా శుక్రవారం బంజారాహిల్స్‌లోని విరించి ఆస్పత్రిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉచిత వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. త్రిపుర రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ కళ్యాణి రాయ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ కంటి చూపు విషయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మధుమేహం లాంటి వ్యాధులబారిన పడకుండా వైద్య సలహాలు పాటిస్తూ కంటిచూపును కాపాడుకోవాలన్నారు. ఈ ఏడాది ప్రపంచ కంటి చూపు దినోత్సవం థీమ్‌ను పని ప్రదేశంలో కంటిని ప్రేమించండి అనే కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిర్లక్ష్యం చేస్తే కంటి చూపు దెబ్బతినే ప్రమాదం ఏర్ప డుతుందన్నారు. ఆస్పత్రి వైస్ చైర్మన్ వేదుల సత్యనారాయణ, కంటి వైద్యుడు అసద్ నబేరి, డాక్టర్ నాజియా కౌసర్, డాక్టర్ అనామికా జోషి పాల్గొన్నా రు. ప్రతి 20 నిమిషాలకు 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును కనీసం 20 సెకండ్ల పాటు చూడటం తప్పనిసరిగా పాటించాలని కంటి వైద్యనిపుణులు సూచించారు.

వాడ వాడలా ఘనంగా బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న శ్రీనిధి స్కూల్ చిన్నారులు




వివేకానంద గ్రామర్‌స్కూల్‌లో ..



సైఫాబాద్ సైన్స్ కాలేజీలో..

వెంగళరావునగర్: మధురానగర్‌కాలనీలోని శ్రీనిధి స్వీట్ ఏంజిల్స్ స్కూల్‌లో శుక్రవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లోని శ్రీనిధి బ్రాంచ్‌లకు చెందిన చిన్నారులు వేడుకలు నిర్వహించారు. తాము తీసుకువచ్చిన బతుకమ్మలను అందంగా పేర్చి దాని చుట్టూ ఆటలాడుతూ పాటలు పాడుతూ సందడి చేశారు. స్వీట్ ఏంజిల్స్ స్కూల్ డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ ప్రతి పర్వదినాన్ని తమ పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వివిధ బ్రాంచ్‌లకు చెందిన డైరెక్టర్లు సుకుమార్, కృష్ణవేణి, మంగళారపు లక్ష్మణ్, ప్రిన్సిపాల్ కె.గీత, వైస్ ప్రిన్సిపాల్స్ విమల, రాజేశ్వరి, అన్ని స్కూల్స్ టీచర్లు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.



న్యూటన్ స్కూల్‌లో ..

వేడుకగా బతుకమ్మ పండుగ

ఫిలింనగర్: సైఫాబాద్ సైన్స్ కాలేజీలో బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థులు శుక్రవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో అధ్యాపకులు, విద్యార్థులు బతుకమ్మ ఆడి సందడి చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె. లక్ష్మణ్ నాయక్, వైస్ ప్రిన్సిపాల్ నవనీత, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం. బాలకృష్ణ వేడుకలను ప్రారంభించారు.

ఫిలింనగర్‌లో..

ఫిలింనగర్‌లోని వివేకానంద గ్రామర్ స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ ఆడారు. పాఠశాల కరస్పాండెంట్ రామచంద్రయ్య, ప్రిన్సిపాల్ అనంతరాములు పాల్గొన్నారు.

రహమత్‌నగర్: రహమత్‌నగర్ న్యూటన్ హైస్కూల్, ఎస్పీఆర్‌హిల్స్ రెడ్ రోజ్ హైస్కూళ్లలో విద్యార్థులు బతుకమ్మ ఆటలతో సందడి చేశారు. వేడుకల్లో చైర్మన్ పీజేరెడ్డి, డైరెక్టర్లు రాజేష్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పద్మజ, శ్రీధర్, అమనగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.